ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
ఆదివారం | 21 | ఏప్రిల్ | 2024
పేజీలు: 7

## భువనగిరి ఎంపీ అభ్యర్థిగా బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థి పెంట రమేష్ నామినేషన్ దాఖలు



రాజపేట, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ) రాజపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది పెంట రమేష్ భువనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా ప్రజా పార్టీ బలపరిచిన బహుజన్ ముక్తి పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను గెలిపిస్తే సామాజిక న్యాయం పేదలకు కనీస వసతుల ఏర్పాటు తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఓటు వజ్రాయుధమని దానిని సద్వినియోగం చేసుకోవాలని.మంచం గుర్తు కే ఓటరు దేవుళ్లను ఓటు వేయాలని కోరారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

### లిఫ్టులు నడిపించే బాధ్యత నాది
### భారీ మెజార్టీతో నల్గొండ పార్లమెంటు గెలవబోతున్నాం
### ప్రజల చూపు కాంగ్రెస్ వైపు
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



చింతలపాలెం ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) : నల్గొండ పార్లమెంటు స్థానాన్ని భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలవబోతుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ ఎన్నిక సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ స్థానంలో అత్యధిక మెజార్టీతో గెలుస్తామని, రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుం దని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ పాతాళంలోకి పోయిందని, బిజెపిని పార్టీని నమ్మే వాళ్ళు లేరని, ప్రజలు కాంగ్రెస్ ను గుండెలో పెట్టుకొని చూసుకునే రోజులు వచ్చాయని, పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, కిష్టపట్టి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదని, మండలం లో తాగునీటి సమస్య రా కుండా లిఫ్ట్ నడిపే బాధ్యత తీసుకొని ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతు న్నానని, ప్రతి రైతు ఆవేదన తెలుసని కాంగ్రెస్ అంటేనే రైతు సంక్షేమ పార్టీ అని అన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, వర్కిం గ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ మండలం లో త్రాగునీటి కు ఎటువంటి ఇబ్బంది రాకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశం నిర్వహిస్తూ లిఫ్ట్ ఆధునీకరణకు నిధులు మంజూరు చేస్తున్నార ని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటూ ఎటువంటి సమస్యనై నా పరిష్కరించగల నాయకుడు మనకు ఉండటం మన అదృష్టం గా భావిస్తూ అందుకు ప్రతిఫలంగా నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల పాలెం మండల మాజీ సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఖాళీ కానుందా?

### కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు
### ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ
### షాక్‌ల మీద షాక్‌లు
### సాగర్ నియోజకవర్గంలో
### గులాబీకి గడ్డు పరిస్థితి

హాలియా,ఏప్రిల్19(ప్రజా జ్యోతి) : కొంతకాలం క్రితం ఓవర్ లోడుతో నడిచిన కారు... నెల రోజులుగా ఒకరి తరువాత మరొకరు వరుస కట్టి కారు దిగి వెళ్లిపోతుండడం పార్టీ శ్రేణులను ఆందోళన కలిగిస్తుంది. పది సంవత్సరాలు పాటు ఆ పార్టీలో ఉన్నత పదవులు అనుభవించి మంచి పోస్టులో కొనసాగిన నేతలు సంపాదించిన ఆస్తులు కాపాడుకోవడం కోసమో ? లేక ప్రతిపక్ష పార్టీలో కొనసాగడం ఇష్టం లేకనో ఏమో తెలియదు గాని అధికార కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరుతున్నారు.దీంతో సాగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గుర్రం పూడు,పెద్దవూర,అనుముల,

..మిగతా 2లో

## ఆరు బయట నిద్రించే మహిళలను టార్గెట్ చేసి దోచేస్తారు

7



## దివ్యాంగులు,వయోవృద్ధులు,ట్రాన్స్ జెండర్స్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఓటు హక్కు భారం కాదు మన బాధ్యత
### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు




2

# దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఓటు హక్కు భారం కాదు మన బాధ్యత.**

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓటు అవశ్యకతపై వృద్ధులు,వికలాంగులు అలాగే ట్రాన్సజెండర్స్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం కల్పించిన సదుపాయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జిల్లాలో మొత్తం వృద్ధులు 17216 మంది ఉండగా వారిలో 85 సంవత్సరాలు వయస్సు పైబడిన వారు 6425 మంది,ట్రాన్స్ జెండర్స్ 55, అంగవైకల్యం ఉన్నవారు13421.కలరని అన్నారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో గుర్తించిన కేంద్రాల్లో ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా 729 వీల్ చైర్,ఆటో సదుపాయం,వాలంటరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులు 96 శాతం ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు.వృద్ధులు,వికలాంగులు,ట్రాన్స్ జెండర్స్ లకు ఓటు అవశ్యకతపై స్వీప్ కార్యక్రమాలు సంబంధిత శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు.పోలింగ్ రోజున 85 పైబడిన అలాగే మంచానికే పరిమితమైన వారికి హెూమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకునేలా పటిష్ఠ చర్యలు తీసుకుంటామని తెలిపారు.నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్ ల 729 ప్రాంతాల్లో సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి వెంకట రమణ మాట్లాడుతూ దివ్యాంగులకి,వయో వృద్ధుల కి,ట్రాన్స్ జెండర్స్ కోసం వారి ఓటు హక్కు వినియోంచుకోవడానికి ఈ సి ఐ నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి సూచనలనుసరించి అన్ని ఏర్పాటు చేయటం జరిగినదని ప్రతి ఒక్కటి ఓటు అవశ్యకతపై అవగాహన కల్పిస్తూ నూరు శాతం ఓటు హక్కు సద్వినియోగం అయ్యేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు.తదుపరి వయో వృద్ధులు హమీద్ ఖాన్, విద్యా సాగర్, లక్ష్మయ్య, సోమయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క వృద్ధుడు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక వెసులుబాటు హర్షణీయం గత అసెంబ్లీ ఎన్నికల్లో హెూమ్ ఓటింగ్,కల్పించిన సదుపాయాలు అభినదనీయమని హర్షం వ్యక్తం చేశారు.వికలాంగులు నయీమ్,ె క.సైదులు, లింగయ్య, చింత సతీష్ అలాగే మధన చారి,జహీర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈసీఐ నిబంధనల మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు సంతృప్తిని ఇచ్చామని హెూమ్ ఓటింగ్ 96 శాతం వికలాంగులు సద్వినియోగం చేసుకున్నారని ఈ సారి కూడా అదేవిదంగా సదుపాయాలు కల్పించడం తో నూరు శాతం ఓటింగ్ జరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ట్రాన్స్ జెండర్స్ శ్రీలేఖ,రవలి,సాక్షి అలాగే చందిని లు మాట్లాడుతూ సమాజంలో మపై ఎలాంటి వివక్ష చూపకుండా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కల్పించిన సదుపాయాలతో నేరుగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటున్నామని గత అసెంబ్లీ లో ఓటు హక్కును వినియోగించుకున్నామని ఈ సారి కూడా ఓటు సద్వినియోగం చేసుకుంటామని హర్షం వ్యక్తం చేశారు.ఇటీవల జిల్లా కలెక్టర్ ఐ డి కార్డులు అందచేసారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.ఈ సమావేశంలో డి డబ్ల్యు ఓ వెంకటరమణ,సిడిపిఓ లు కిరణ్మయి,శ్రీవాణి,శ్రీజ,రూపా,సాయి గీత సూపర్ వైజర్లు జగతి కళాశాల ప్రిన్సిపాల్ మెగోమి,దివ్యాంగ విద్యార్థులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఖాళీ కానుందా?



**మొదటి పేజీ తరువాయి...**

నిడమనూరు,తిరుమలగిరి (సాగర్), త్రిపురారం మండలాల ఎంపీపీలు, జెడ్పిటిసిలు ముఖ్య నాయకులతోపాటు ద్వితీయ శ్రేణి నాయకులు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అవిశ్వాసాలతో ఆ పార్టీకి దెబ్బ మీద దెబ్బకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నందికొండ హాలియా మున్సిపాలిటీలలో అవిశ్వాసం పెట్టారు.కాంగ్రెస్ పార్టీ పెట్టిన అవిశ్వాసంలో నెగ్గి రెండు మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ వశమైనాయి.మున్సిపాలిటీల అవిశ్వాసంలో మొదలైన చేరికల పర్వం కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే రిపీట్ చేయాలని అనుకుంటుంది.ఈ క్రమంలోనే రోజు రోజుకినాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఊహించని మార్పులు చోటు చేసుకోనున్నయా అంటే... అవుననే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు పెరిగింది.

**కాంగ్రెస్ లోకి భారీగా వలసలు**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఉనికి కోల్పోతుందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.పధి సంవత్స రాలు బీఆర్ఎస్ పార్టీ పరిపాలించిన నాయకులు అధికారం పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అధికారం కోసం పార్టీ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనా భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఉనికి కోల్పోయే పరిస్థితి ఉందని గ్రహించి ముందు ముందుగానే పార్టీ మారుతున్నారు.

**చేరికలపై భారీగా ఫోకస్**

అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా బీఆర్ఎస్ పార్టీ దెబ్బకొట్టిందో అదే స్టైల్లో అధికార పార్టీ దెబ్బ కొట్టేలా ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే చాలామంది నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోగా, పార్లమెంట్ ఎన్నికలు ముగిసేలోపే ఆ పార్టీని ఖాళీ చేసే పనిలో పడింది.కాంగ్రెస్ పార్టీ అందుకు తగ్గట్టుగా వ్యూహాలు ఎన్నుచిస్తూ ఆ పార్టీ లోని ముఖ్య నాయకులతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులను సైతం కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తుంది.నిన్న మొన్నటి వరకు. బీఆర్ఎస్ పార్టీ ని వీడిది లేదని నర్మగర్భంగా చెప్పిన నాయకులు రెండు మూడు రోజులకే కాంగ్రెస్ పార్టీలో ప్రత్యక్షం కావడం బారాస నాయకులను దిమ్మతిరిగేలా.... మైండ్ బ్లాక్ అయ్యేలా పనిచేస్తోంది.

**మళ్ళీ సొంతగూటికి...**

2014 లో కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారే ఇప్పుడు అధికారం కోల్పోవడంతో తిరిగి సొంత గూటికి చేరుకుంటున్నారు.త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి,పదవులకు రాజీనామా చేశారు.ఇప్పటికే తిరుమలగిరి (సాగర్) గుర్రంపూడు ఎంపీపీలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పేసుకున్నారు.మిగతావారు కూడా నేడో రేపో కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# డిజే లు ఆపిస్తే బిఆర్ఎస్ కార్యకర్తల గొంతులె డిజేలు అవుతాయి

గరిడేపల్లి ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):డిజే లు ఆపిస్తే బిఆర్ఎస్ కార్యకర్తల గొంతులె డిజేలు అవుతాయన్నారు.రోడ్డు మీద గులాబి జెండాలు కనపడ్డందుకు లాగులు తడుపుకొని పోలీసులను పంపి డిజే ని ఆపించిన రండ నువ్వని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఉద్దేశించి సూర్యాపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు.లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి తరపున సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రచారానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో మొత్తంలో నువ్వు ఏర్పాటు చేయలేని మీటింగును బిఆర్ఎస్ పార్టీ ఒక్క మండలంలోనే ఏర్పాటు చేసిందని అన్నారు.బిఆర్ఎస్ జెండాలు రోడ్డు మీద కనిపిస్తేనే మంత్రి లాగులు తడుపుకుని పోలీసులతో డీజే లను ఆపిస్తున్నారని,కానీ నేను మంత్రి గా ఉన్న సమయంలో ఏనాడు ఆపించకపోగా ఏదైనా కార్యక్రమంలో నాతో పాటు ఆనాడు ఎంపీ హెూదాలో పాల్గొంటే మాట్లాడటానికి మైక్ ఇచ్చానని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ కార్యకర్తల మీద కేసులు పెట్టిస్తున్నారని, మా ప్రభుత్వ హయాంలో ఏనాడు కాంగ్రెస్ కార్యకర్తల మీద కేసులు పెట్టించలేదని అన్నారు.పోలీసులను అడ్డు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని ,ఏ ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త మీద ఈగ వాలకుండా చూసుకునే బాధ్యత మాపై ఉందని అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను నెరవేర్చలేకపోయిందని,పోలీస్ బందోబస్తులతో నీటిని పాలేరుకు



తరలించిపోతుంటే ఇంట్లో పడుకున్న జిల్లా మంత్రులు,సొంత నియోజకవర్గమైనా హుజూర్ నగర్ కి కూడా నీళ్లు ఇవ్వలేని మీరు రండ మంత్రులని అన్నారు.మీ అసమర్థత ప్రభుత్వం వలన రెండు లక్షల ఎకరాల వరి పంట పొలాలు ఎండిపోవడం జరిగిందన్నారు. రాజకీయ నాయకుని బిడ్డ కావాలో లేదా రైతు బిడ్డ కావాలో నిర్ణయించుకోండి – బిఆర్ఎస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ మంత్రి బిడ్డ పోటీ చేస్తున్నారని రాజకీయ నాయకుని బిడ్డనీ గెలిపిస్తారో లేక రైతు బిడ్డ నీ గెలిపిస్థారో మీరే నిర్ణయించుకోవాలని అన్నారు. నేను రైతు కుటుంబం నుంచి వచ్చానని నన్ను పార్లమెంటు సభ్యునిగా గెలిపిస్తే రైతుల బాధలు తెలిసిన వ్యక్తిగా రైతుల కోసం పార్లమెంట్ లో పోరాడుతానన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగు లింగయ్య పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

**– జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి**




మిర్యాలగూడ, ఏప్రిల్ 20,( ప్రజా జ్యోతి ): గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మండల పరిషత్ ఆవరణలోని రైతువేదికలో తాగునీరు, ఉపాధి హామీ తదితర పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా తాగు నీరందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ బోర్లు ఎండి పోతే, లభ్యత కలిగిన వ్యవసాయ బోరు బావుల నుండి నీరు తీసుకోవాలని, ట్యాంకర్లతో సరఫరా చేయాలని కోరారు. ఎస్డిఎఫ్, ఏసీడిపి, మండల, గ్రామపంచాయతీల 15వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చిన నిధులను నీటి ఎద్దడి నివారణకు వినియోగించాలని కోరారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కనీసం 300 నుండి 150 రూపాయలకు తగ్గకుండా వేతనం చెల్లించాలని, మరింత మందికి జాబ్ కార్డు ఇవ్వాలని అన్నారు.నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులో వ్యవసాయ కూలీలకు పని కల్పించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద పనులను వేగవంతం చేయాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సకాలంలోఏకరూప (యూనిఫామ్) దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి నవీన్, ఉపాధి హామీ పథకం జిల్లా అధికారి, అదనపు డిఆర్డీఓ సెర్ప్, క్లస్టర్ ఎపిడి, మిర్యాలగూడ, వేములపల్లి ఎంపిడిఓలు ఎం. శేషగిరిశర్మ, శారదదేవి, ఎంపీఓలు పద్మ, ఎంఇఓ ఎం. బాలాజీనాయక్, ఆర్డబ్లుఎస్, పిఆర్ ఎఇఇలు మౌనిక, ఆదినారాయణ, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్సిసితో విద్యా ఉద్యోగాలలో విద్యార్థులకు రిజర్వేషన్లు




ఎన్సిసి క్యాడేట్లకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎన్సిసి అధికారి వెంకటేష్.




ఎన్సిసి క్యాడేట్లతో ప్రధానోపాధ్యాయులు

ఆలేరు, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): ఎన్సిసి తో విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉంటాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ సుందరి, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ లు అన్నారు. ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు సంవత్సరాల ఎన్సిసి కోర్సు విజయవంతం గా పూర్తి చేసిన క్యాడేట్(విద్యార్థులు) లకు ఏ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు రెండు సంవత్సరాల కాలంలో డ్రిల్, ఆయుధాల వినియోగం, మ్యాప్ రీడింగ్ అంశాలతో పాటు శారీరక, మానసిక వికాసం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు పెంపొందించనున్నారు. వెపన్ ట్రైనింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, ఫైరింగ్, మ్యాప్ మ్యాప్ రీడింగ్ తదితర అంశాలలో శిక్షణ పొంది ఉత్తీర్ణత చెందిన వారికి సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ సర్టిఫికెట్లు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఎన్సిసి శిక్షణ పొందిన యువత దేశభక్తి గల పౌరులుగా గుర్తింపు పొందుతారని తెలిపారు. ఈ సందర్భంగా కోర్సు పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించిన సర్టిఫికెట్లు అందుకున్న క్యాడేట్లను ఆర్మీ అధికారి ఉమేష్ ఫాస్తే, ఉపాధ్యాయులు మంద సోమరాజు, హరినాథ్ రెడ్డి, యోగేశ్వరరావు, మురళి, శేఖర్, సాంబశివ, కాజా అలీ, నవీన్, రవి, వేణు, కవిత, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, స్వర్ణలత, మీరా, సిఆర్పి తిరుపతి తదితరులు అభినందించారు. సర్టిఫికెట్లు అందుకున్న క్యాడేట్లు గట్టు నిఖిల్, తాడెం శివ, కార్తీక్, శృతి, అఖిల, ప్రీతి, దీక్షిత, ఖమ్మం పల్లి శ్రీ జస్విని తదితరులు ఉన్నారు.

## పీ.హెచ్.డి సాధించిన ముద్దేపాక నరేందర్



ఆలేరు, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం సాయి గూడెం గ్రామానికి చెందిన ముద్దేపాక నరేందర్ పొలిటికల్ ఎంపవర్మెంట్ ఆఫ్ దళిత్ ఉమెన్ ఇన్ పంచాయతీ రాజ్ ఇన్స్టిట్యూషన్, స్టడీ ఇన్ నల్గొండ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పి.హెచ్.డి పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ సిహెచ్ దినేష్ కుమార్ పర్యవేక్షణలో తాను సమర్పించిన పరిశోధనకు గౌరవ డాక్టరేట్ అందుకున్నట్లు ఆయన తెలిపారు. తనకు అన్ని విధాలుగా సహకరించిన యూనివర్సిటీ అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు, సహచర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ పర్యటనను విజయవంతం చెయ్యాలి

సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి): మండల పరిధిలో ఆదివారం కనుముక్కుల గ్రామంలో ఉదయం 7 గంటలకి సాయంత్రం 6 గంటలకి పిలయపల్లి గ్రామంలో జరిగే సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ పర్యటనను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్ ని ప్రజలందరూ ఆదరించి ఓట్లు వేయాలన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు అకౌంట్ లో వేస్తామని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. రైతాంగానికి తీవ్ర నష్టం చేసే విధంగా తెచ్చిన వ్యవసాయ చట్టాలపై మరో స్వతంత్ర పోరాటం ద్వారా వాటిని రద్దు పరచడం జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పార్లమెంటులో ప్రస్తావించే నాయకుడు జహంగీర్ అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే జహంగీర్ ని పార్లమెంటుకు పంపాలని పిలుపునిచ్చారు.

## ఆలేరు మండలంలో నీటి ఎద్దడి నివారించాలి

విలేకరులతో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్




ఆలేరు, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): ఆలేరు మండలంలో నీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం అధ్యక్షులు గుట్టిపాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఆలేర్ మండలంలో నీటి ఎద్దడికి ప్రధాన కారణం ఇసుక మాఫియాని, అక్రమంగా ఇసుక రవాణా అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను వంద రోజులు గడుస్తున్న తీర్చలేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రజలు గత పదిలుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల వాగ్దానాలు అమలు చేయకపోవడం సమంజసం కాదని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తెడ్డు ఆంజనేయులు, యాద పాక కిష్టయ్య, అభి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## మోత్కుపల్లితో రాష్ట్ర కాంగ్రెస్ చర్చలు జరపాలి

బిసి నేత ప్రవీణ్ కుమార్



రాజాపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర జనాభాలో 80 లక్షల జనాభా కలిగిన మాదిగలకు మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో రెండు స్థానాలు మాదిగలకు కేటాయించి సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నేత మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు శుక్రవారం ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టిన నేపథ్యంలో ఆయన ఆరోగ్యం క్షీణించి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మోత్కుపల్లి తో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం స్పందించి చర్చలు జరిపి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లో నెలకొన్న సందిగ్ధ వాతావరణానికి తెరదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత 30 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగిన స్పందించే హృదయం ఉన్న మోత్కుపల్లి లాంటి పెద్దల సూచనలను కాంగ్రెస్ పార్టీ పరిగణలోకి తీసుకొని బలహీన వర్గాల ఆత్మగౌరాన్ని నిలబెట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి బీసీ సంక్షేమ సంఘం పక్షాన విజ్ఞప్తి చేశారు.

## బిఆరెస్‌కు రాజీనామా చేసిన సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి



చౌటుప్పల్, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల్ ఫోరం తాజా మాజీ ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి బిఆరెస్ పార్టీ కి రాజీనామా చేస్తునట్లు శనివారం తెలిపారు.వ్యక్తి గత కారణాల దృష్ట్యా బిఆరెస్ కు రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

## గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో మెరిసిన రాముని గుండ్ల తండ ఎంపీపీస్ ఆణిముత్యాలు

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి: 2024-25 విద్యా సంవత్సరం గాను తెలంగాణ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11 నిర్వహించగా ప్రవేశ పరీక్ష ఫలితాలు శుక్రవారం గురుకులాల సొసైటీ విడుదల చేయగా కొండమల్లేపల్లి మండల పరిధిలోని రాముని గుండ్ల తండ ప్రాథమిక పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మా పాఠశాల నుండి అత్యధికంగా విద్యార్థులు గురుకులాలకు ఎంపిక కావడం సంతోష దాయకమని అన్నారు.

## గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో బీర్ల ఐలయ్యకు సన్మానం

మా సమస్యలను ముఖ్యమంత్రికి నివేదించాలంటూ వినతి పత్రం అందజేస్తున్న గ్రామీణ వైద్యులు.



ఆలేరు, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదించాలంటూ ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. శనివారం ఆలేరు పట్టణంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారం చేయాలని, గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తివేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు చింతకింది శివ కిరణ్, ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్, కోశాధికారి మిట్ట రంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతకింది మురహరి, జిల్లా ఉపాధ్యక్షుడు చింతకింది వెంకటయ్య, సిహెచ్ చంద్రశేఖర్, అంకం రాజయ్య, ఏ ప్రసాద్, సిహెచ్ కృష్ణమూర్తి, గుజ్జ నాగరాజు, దాసి మల్లేశం, లింగం, వేణు, పవన్, బిక్షపతి, రాజయ్య, పురుషోత్తం, వెంకటేష్ తదితరులున్నారు.

## జన్మదిన సందర్భంగా అన్నదానం



హుజూర్ నగర్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి): హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో సామాజిక కార్యకర్త, పట్టణ యువజన సంఘం నాయకులు కోలపూడి శ్రీనాథ్(చంటి) ఏకైక కుమారుడు కోలపూడి శ్రీమాన్(చెర్రీ) జన్మదినం సందర్భంగా పట్టణంలోని వృద్ధులకు,పేదలకు ఇంటింటికి వెళ్లి భోజనం ప్యాకెట్లు అందించడంతోపాటు చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన సంఘం నాయకులు సిగ సత్యనారాయణ, నెమ్మొజు చంటి, కొలపూడి సతీష్, ఏసు మల్ల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇంటింటికి ఎంపీ ఎన్నికల ప్రచారం



## పయనీర్ హైబ్రిడ్ వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని దంతుర్ గ్రామంలో కోర్టేవా అగ్రి సైన్స్ ఆధ్వర్యంలో రైతులకు పయనీర్ హైబ్రిడ్ 27 పి37 వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పయనీర్ కంపెనీ టిఎస్ ఎం.రవళి మాట్లాడుతూ ఎకరానికి 6 కిలోల విత్తనాలు వాడుకొని సాగులో మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చు అని పయనీర్ 27 పి 37 వాతావరణంలో పరిస్థితులను తట్టుకొని పొడవాటు గొలుసులు ప్రతి ఒక్క గింజ కూడా పాలు పోసుకొని తాలు లేకుండా ప్రకాశవంతమైన దాన్యం వస్తుంది అన్నారు. పయనీర్ వరిని మునినది నీరు అయినా బోరుబావుల కింద ఆయన సాగు చేసుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పయనీర్ కంపెనీ ఎండి ఆర్ మహేష్ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అధికారుల సమీక్ష సమావేశం

తిరుమలగిరి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం సమీక్ష సమావేశం నిర్వహించారు జిల్లా అధికారులు ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్స్ రికార్డ్స్ పరిశీలించారు ఈ సందర్భంగా డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ ఈ వేసవిలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఉచిత సేవలు అందించాలని కోరారు ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ డిపో ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు ప్రజలకు ఎండలో పాటించవలసిన జాగ్రత్తలను వారికి అవగాహన కల్పించాలని కోరారు అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సహజ కాన్పులు చేయించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాహితీ డాక్టర్ పేడం వెంకటరమణ డాక్టర్ గాజుల చంద్రశేఖర్ డాక్టర్ మల్లెల వందన ఎస్ఓ వీరయ్య యపడమాజిస్ట్ సతీష్ డిపిఓ కిరణ్ సిహెచ్ఓ మాలోత్ బిచ్చు నాయక్ సూపర్వైజర్ స్వరూప కుమారి పల్లె దావఖాన డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు



**ఎన్నికల ప్రచారంలో భాగంగా టీ కాస్తున్న ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని రైలు ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే.**



ఆలేరు, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో శనివారం ఆలేరు పట్టణంలోని జాతీయ రహదారి కానుకొని ఉన్న ఓటర్లను కలుసుకొని చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి, గడపగడపకు ప్రచారంలో భాగంగా ఆలేరు పట్టణంలోని దుర్గమ్మ దేవాలయం నుండి రైల్వే గేట్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఎందరో ఉద్యమకారుల బలిదానంతో ఏర్పడిన తెలంగాణ గత పది ఏళ్ల కాలంలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడి పోయిందని, బి ఆర్ ఎస్ పార్టీ అవినీతితో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, ఆలేరు నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా కరువు కాటకాలకు మూలం ఆనాటి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఆలేరు పట్టణంలో పెండింగ్లో ఉన్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరలోనే దాన్ని అందుబాటులోకి తీసుకు వస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇప్పటికే ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని వినతిపత్రం అందజేసినట్లు దానిపై త్వరలోనే నిర్ణయం రానున్నదని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఆలేరు మండలంలో 500 ఇండ్ల నిర్మాణానికి అనుమతులు రానున్నవని, ఆగస్టు 15 లోపు రైతుల రుణాలు మాఫీ చేయగలమని అన్నారు.



ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ లక్ష్యమని ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ రైల్వే ప్రయాణికులను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మండల అధ్యక్షుడు కొంద్రాజు వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షుడు ఎం ఏ అజాజ్, ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్, సీనియర్ నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శమంతక, శ్రీనివాస్, ఆకవరం మోహన్ రావు, సందుల సురేష్, ముదిగొండ శ్రీకాంత్, బీజన భాస్కర్, చింతల పని శ్రీనివాస్ రెడ్డి, లోకేష్, జూకంటి సంపత్, తాళ్లపల్లి మహేష్, కాసుల భాస్కర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండలం కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో జరిగిన కడెం మల్లయ్య మేస్త్రి కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ కార్యక్రమంలో తిరుమలగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్సోజి నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ ఎక్స్ వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్ బత్తుల శ్రీనివాస్ రాపాక సోమేష్ ఫతేపురం సుధాకర్ గాదరబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తధానంతరం ఆయనను జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జునరెడ్డి కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, చిన్న నారాయణపురం మాజీ సర్పంచ్ కొత్త నరసింహ యాదవ్, ఉప సర్పంచ్ జంగిలి అనిత మల్లేష్ యాదవ్, యానాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ నుంచే కెసిఆర్ ఎన్నికల ప్రచారం ప్రారంభం

**ఈ నెల 24న కెసిఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలి- మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు**



మిర్యాలగూడ, ఏప్రిల్ 20, ( ప్రజా జ్యోతి ): బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు లోక్ సభ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఈనెల 24న మిర్యాలగూడ నుండి ప్రారంభిస్తారని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తెలిపారు. శనివారం పట్టణంలోని స్థానిక రెడ్డి కాలనీ లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ రోడ్ షో తో మిర్యాలగూడ నుండి ప్రచారం మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా భావించి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మొదటినుండి మిర్యాలగూడ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించిన కెసిఆర్, లోక్ సభ ఎన్నికల ప్రచారానికి సైతం మిర్యాలగూడలో శ్రీకారం చుట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్ లు మిర్యాలగూడలో రోడ్ షోలు, ప్రచార సభలు నిర్వహించారు.కాంగ్రెస్ మంత్రివర్గంలో కీలకంగా ఉన్న జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పెద్దలు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డిని బరిలో దించి అత్యధిక మెజారిటీ సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు మంత్రులకు, బిఆర్ఎస్ మాజీమంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి లకు నిత్యం సభలు,మీడియా వేదికలుగా సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక స్థానం మినహా క్లీన్ స్వీప్ చేసిన కాంగ్రెస్ నాయకులు ఎలాగైనా ఈసారి ఎంపీ స్థానాన్ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఉవ్విల్లూరుతుండగా , మరోవైపు కనీసం పంపి స్థానాల్లోనైనా గెలిచి పరువు నిలబెట్టుకునేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ప్రయత్నం చేస్తుంది దానిలో భాగంగానే నేరుగా బి ఆర్ఎస్ అధినేత కేసిఆర్ మిర్యాలగూడ నుండి ప్రచారం షురూ చేయటం ఆసక్తి నెలకొంది. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, దామరచర్ల జడ్పిటిసి ఆంగోతు లలిత హతిరామ్, కుందూరు వీర కోటిరెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, పడిగపాటి కోటిరెడ్డి,కొత్త మర్రెడ్డి,వీరా నాయక్,కుర్ర శ్రీను నాయక్, ప్రకాష్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క ఓటు ప్రజాస్వామ్యాన్ని, నేతల భవితవ్యాన్ని మార్చేస్తుంది

## స్వీప్ నోడల్ ఆఫీసర్, జడ్పి సిఇఒ ప్రేమ్ కరణ్ రెడ్డి



మిర్యాలగూడ, ఏప్రిల్ 20, ( ప్రజా జ్యోతి ): ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పర్చాలని, ఒక్క ఓటు నేతల భవిష్యత్ నే మార్చేస్తుందని స్వీప్ నోడల్ ఆఫీసర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. స్వీప్ (ఎస్వీఇఇపి )ఆధ్వర్యంలో శనివారం స్థానిక విద్యోదయ పాఠశాలలో జరిగిన క్రమబద్ధమైన ఓటర్స్ విద్యా మహిళా సభ్యుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో మిర్యాలగూడ పట్టణంలో 7 ప్రాంతాలలో ముఖ్యంగా మిర్యాలగూడ



పట్టణం 75వ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ శాతం 39.49శాతం ఓట్లు పోలు అయ్యాయని,జిల్లాలోని అతి తక్కువ ఓటింగ్ నమోదైన ప్రాంతాలలో 75వ పోలింగ్ స్టేషను ఉన్నదనిఅన్నారు.అక్కడ ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దానిలో భాగంగానే స్వీప్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని చెప్పారు. ఒక్క ఓటుతో చాలామంది ఓడిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయని ఓటు యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని అన్నారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ పట్టణంలో 75వ పోలింగ్ స్టేషన్లో అతి తక్కువ ఓటింగ్ నమోదు అయినందున డిఆర్డిఎ ఎపిఎం దివ్య అరుణ్ కుమార్ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా 85 సంవత్సరాల వృద్ధులకు ఇంటి నుండి ఓటు వేసుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని తెలిపారు. అదే విధంగా 45శాతం ఎక్కువగా ఉండటం వంటి దివ్యాంగులకు కూడా ప్రత్యేక సదుపాయాలు కల్పించిందని చెప్పారు. సి-విజిల్ అనే యాప్ ను ప్లే స్టోర్ లోకి వెళ్లి అందరూ డౌన్లోడ్ చేసుకున్నట్లయితే దాంట్లో కూడా కొన్ని రకాల అంశాలున్నాయని తెలిపారు. సదస్సులో మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డిఎల్పిఓ రాఘవరావు, మెప్మా సి ఓ లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు 75 వ వార్డు పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్లు రిసోర్స్ పర్సన్స్, బిఎల్ఒ లు పాల్గొన్నారు.



# స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన భద్రత

## డిఎస్పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, ఏప్రిల్ 20, (ప్రజా జ్యోతి): మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని, తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గదులలో ఈవీఎం, వివిపాట్లు లు భద్రపరిచిన గదులను శనివారం ఉదయం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కేంద్ర సాయుధ బలగాలతో 24 గంటల పాటు రక్షణ కల్పిస్తున్నామన్నారు. ఎలాంటి పొరపాట్లు,అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.ఆయన వెంట ఆర్ఐ సత్యనారాయణ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# టిఎన్జివో ఉపాధ్యక్షుడు మౌలానా గుండెపోటుతో మృతి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్, నేతల సంతాపం



మిర్యాలగూడ, ఏప్రిల్ 20,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ టీఎన్జిఓస్ (ఎన్ ఎ నీ ్వ ) య ూనిట్ ఉపాధ్యక్షులు షేక్ మౌలానా (48) శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించారు. ప్రస్తుతం ఆయన మిర్యాలగూడ నీటిపారుదలశాఖ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. టీఎన్జిఓస్ ఉద్యోగుల సమస్యలపై క్రియాశీలకంగా పని చేశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన పార్థివాదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్),ఇఇ లక్ష్మణ్, ఏఇ అహ్మదుల్లా, టీఎన్జిఓస్ నాయకులు లక్ష్మణ్, చంద్రరెడ్డి, ఎండి ముబీన్, టీ.సైదులు గంగపుత్ర, జానీపాషా, నుశ్రత్ అలీ, ఆంజనేయులు, సూప రింటిండెంట్ వెంకటరమణ య్య, అజీముద్దీన్, కౌన్సిలర్ ఇలియాజ్ లు తదితరులు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





మిర్యాలగూడ, ఏప్రిల్ 29, ( ప్రజా జ్యోతి ): శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారు గడ్డ దేవాలయంలో శనివారం నిర్వహించిన చండీయాగం కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )ప్రత్యేకంగా పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ వేడుకలో ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం షాబునగర్లోని దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రంను ఆకస్మిక తనిఖీ

మోతె ఏప్రిల్ 20 ( ప్రజాజ్యోతి ): మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామనికి సంబందించిన ఐకెపి కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా డిపిఎం మార్కెటింగ్ ఆంజనేయులు, అడిషనల్ మార్కెటింగ్ డిఆర్డిఎ సురేష్ తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.... ఐకెపి కేంద్రాలకు తేమ శాతం తక్కువ ఉన్న ధాన్యాన్ని రైతులు ఐకేపీ కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. ఐకెపి కేంద్రాల నిర్వాహకులు తూకంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. లారీలకు 750 బస్తాలు లోడ్ చేయాలని అంతకన్నా ఎక్కువ చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొర్ర తండ గ్రామ పంచాయతీలో జరిగిన




పలు వివాహ మహెూత్సవ కార్యక్రమంలో , కొండ మల్లేపల్లి సాయి కృప ఫంక్షన్ హాల్ లో పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ,చిన్నారిని ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కొండ మల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యేకుల సురేష్ , మాజీ సర్పంచ్ కొర్ర రాము, మాజీ ఉప సర్పంచ్ కొర్ర పాండు,ఆంబోతు సుఖ్య నాయక్ , రమేశ నాయక్ కొర్ర పంతు, కొర్ర కొమ్యా, కొర్ర లక్ష్మపతి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ఢీ కొని ఉపాధ్యాయుడు మృతి



మిర్యాలగూడ, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): ప్రమాదవశాత్తు ఆటో ఢీకొని ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన దామరచర్ల మండలంలోని బొత్తల పాలెం గ్రామంలో చోటుచేసుకుంది. వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దాచారం గ్రామానికి చెందిన నకిరేకంటి సైదులు (55) మిర్యాలగూడలో నివాసము అంటూ దామరచర్ల మండలంలోని బొత్తలపాలెం గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. రోజు మాదిరిగానే తన బైక్ పై విధులకు హాజరయ్యేందుకు వెళ్తు గ్రామంలోని ఫ్లైఓవర్ దిగి యూటర్న్ తీసుకుంటుండగా అదే సమయంలో దామరచర్ల వైపు వెళ్తున్న ఆటో అతివేగంగా వెనకనుంచి ఢీకొట్టడంతో బైక్ పైనుంచి కింద పడిపోయిన సైదులుపై ఆటో ఫల్టీ కొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం మిర్యాలగూడ తరలించి ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేస్తుండగా మృత్యువాత పడ్డాడని తెలిపారు. మృతిని భార్య సంతోష కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు.

పలువురి పరామర్శ : గణిత ఉపాధ్యాయుడిగా, మృధు స్వభావుడిగా అందరితో కలగొలుపుగా వుండే ఉపాధ్యాయుడు నకిరేకంటి సైదులు రోడ్డు ప్రమాదం రూపంలో అకాల మృత్యువాత పడటంతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ఆస్పత్రికి చేరుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించారు. సైదులు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ఉప్పుల మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అడ్డగూడూరు ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన ఉప్పుల మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. మహేష్ కుటుంబానికి పదవ తరగతి మిత్రులు యాబై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది..

## లిటిల్ రాకెట్ స్కూల్ కు చెందిన 25 మంది విద్యార్థులకు సీట్లు అభినందించిన ప్రిన్సిపాల్ గుర్రం శ్రీనివాస్

మిర్యాలగూడ ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): పేదరికాన్ని మార్చే శక్తి విద్యకే ఉందని నాణ్యమైన విద్యకు, ఉత్తమ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తున్న గురుకులాలో తమ విద్యార్థులు సీట్లు పొందటం ఆనందంగా ఉందని నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఇందిరమ్మ కాలనీ లోని లిటిల్ రాకెట్ స్కూల్ ప్రిన్సిపాల్ గుర్రం శ్రీనివాస్, కరస్పాండెంట్ కోడి వెంకన్న అన్నారు. శనివారం వారు స్థానికంగా మాట్లాడారు. ఇటీవల విడుదల చేసిన గురుకుల ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో తమ స్కూల్ కు చెందిన 25 మంది విద్యార్థులు సీట్లు సాధించారన్నారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సివిల్స్, ఐపీఎస్ వంటి ర్యాంకులు సాధిస్తున్నవారు పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవారే అని తల్లిదండ్రులు, విద్యార్థులు గుర్తించి ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యం వైపు శ్రమించాలని కోరారు. విద్యార్థి దశ నుంచే తల్లిదండ్రుల జీవనం ఏ విధంగా ఉంది... కుటుంబ ఎదుగుదలకు మన వంతు ఏ ప్రయత్నం చేయాలన్న విషయాన్ని విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పనుల్లో ఉంటూనే విద్యార్థుల మానసిక, శారీరక స్థితిపై దృష్టి సారిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ఉన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ శాల్మికనంద శ్రీ అది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

**దక్షిణ భారతదేశంలోనే రెండో అతిపెద్ద ఆలయం**

**ఒకే పీఠంపై ముగ్గురు దేవతామూర్తులు**

**కోరిన కోరికలు తీర్చే శ్రీ ఆదివరహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామిగా ప్రసిద్ధి**









హుజూర్ నగర్ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి): శ్రీ శాల్మికనంద ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం కళ్యాణ మహోత్సవం హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో ఏకాదశి రోజు చైత్ర శుద్ధ ఏకాదశి సాయంత్రం తొలక్కంతో ప్రారంభమై 27-04-2024 శనివారం తో ముగుస్తాయి.ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, ముడుంబై మనోహరాచార్యులు,అధ్యాపక స్వాములు,ముడుంబై శ్రీనివాసచార్యులు, ముడుంబై శేషాచార్యులు, ముడుంబై లక్ష్మీనాదా చార్యులు.

ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, యరగాని నరసింహారావు, యరగాని గురువయ్య, బత్తిని వీరబాబు, ప్రార్థన బోయిన గంగయ్య, వేముల నరసింహారావు, మేరీ గా కవిత, మరియు ఆలయ సిబ్బందితో ఉత్సవాలు ప్రారంభమైనాయి.23-04-2024 మంగళవారం స్వామి వారికి ఎదుర్కోల్లు, కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ వేడుకను చూడడానికి భక్తులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తరలిరావడం విశేషం.

**దేవాలయం యొక్క పురాణం**

శ్రీ శాల్మలీ కంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి ఆలయం హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో కొన్ని వందల ఏళ్లుగా ప్రాచుర్యంలో ఉంది. పురాతన ఆలయం కావడంతో ఆలయ విశిష్టతలు అనేకం ఉన్నాయి.ఈ ఆలయం దక్షిణ భారతదేశ పూజా సంప్రదాయాలతో నిత్యం ధూపదీప నైవేద్యాలతో విరాజిల్లుతోంది.భృగ మహర్షి తపస్సు చేసిన ప్రాంతం కావడంతోనే ఈ గ్రామానికి బూరుగడ్డ అనే పేరు వచ్చినట్లు ఆలయ చరిత్ర చెపుతోంది. ఈ ఆలయాన్ని ప్రతాపరుద్రరాజు సామంత రాజైన సత్రం బొల్లంరాజు నిర్మించినట్లు ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయంలో శైవమతానికి సంబంధించిన ఆనవాళ్లు ఎక్కువగా కనిపించినప్పటికీ వైష్ణవ సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తోంది. దక్షిణ భారతదేశంలో రెండో అతిపెద్ద అనంత పద్మనాభ ఏకశిల విగ్రహం కొలువైన ఆలయంగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడో వరాహ ఆలయంగా ప్రసిద్ధిగాంచింది.ఆలయంలో కొలువుదీరిన ఆండాళ్లమ్మ తల్లికి పూజలు చేస్తే సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ప్రతియేటా ధనుర్మాసంలో అమ్మవారికి పగలు పత్తు, రాత్రి పత్తు కార్యక్రమాలు నిర్వహించడం, క్షేత్ర పౌర్ణమి సందర్భంగా 8 రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండం ఆనవాయితీగా వస్తున్నది. ఈ ఉత్సవాల్లో స్మామివారికి ఎదుర్కోళ్లు, తిరు కల్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహిస్తారు.ఆలయంలో చెప్పుకోదగ్గ మరో విశిష్టత భారీ 24 అడుగుల ఏకశిల అనంత పద్మనాభ విగ్రహం.దక్షిణ భారతదేశంలో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో 32 అడుగుల ఏకశిలా అనంతపద్మనాభ విగ్రహం ఉండగా ఇక్కడి గర్భగుడి ప్రవేశానికి ముందు ఏర్పాటు చేసిన 24 అడుగుల అనంతపద్మనాభ ఏకశిలా విగ్రహం రెండో అతిపెద్దది. అనంతపద్మనాభుడు మూడు ద్వారాల వెనుక నిద్రిస్తున్న ఏకశిలా విగ్రహంగా దర్శనమిస్తాడు. మొదటి ద్వారంలో పద్మనాభుని తల రెండో ద్వారంలో వక్షస్థలభాగం, మూడో ద్వారంలో పాదాలను ఏర్పాటు చేశారు.శయన ముద్రలో ఉన్న ఈ అనంతపద్మనాభుని పాదాలు తాకి శరణు కోరితే సకల పాపాలు హరిస్తాయని భక్తులు విశ్వసిస్తారు.ఒక ఆలయం రెండు పుష్కరిణిలు ఆలయంలో రెండు పుష్కరిణిలు ఏర్పాటు చేశారు. ఆలయం లోపలి పుష్కరిణిని చంద్ర పుష్కరిణి అని, వెలుపల ఏర్పాటు చేసిన దాన్ని సూర్య పుష్కరిణి అని పిలుస్తారు. సూర్యుడి వెలుతురు ఉన్నంతసేపు సూర్య పుష్కరిణి లోతు స్పష్టంగా కనిపిస్తుంది. ఇక చంద్ర పుష్కరిణి పైభాగం పెద్దదిగా ఉండి లోతుకు వెళ్లే కొద్ది చేదబావి మాదిరిగా నిర్మించారు.తమకు తెలిసిన నాటి నుంచి చంద్ర పుష్కరిణిలో నీరు ఇంకి పోలేదని బూరుగడ్డ గ్రామ పెద్దలు చెబుతుంటారు. ఇక ఆలయంలో స్వామివారి కైంకర్యాలు,ధూపదీప నైవేద్యాలకు ప్రస్తుతం 560 ఎకరాల దేవుడి మాన్యం ఉంది. దాని ద్వారా వచ్చే ఆదాయంతోనే స్వామివారి బ్రహ్మోత్సవాలు,ఆలయ నిర్వహణ, ఇతర కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.ఒకే పీఠంపై ముగ్గురు దేవతామూర్తులు ఆలయం లోపలి భాగంలో బొడ్డుబండ చుట్టూ 12 స్తంభాలతో గర్భగుడిని నిర్మించారు. గర్భగుడిలో ఒకే పీఠంపై ముగ్గురు దేవతామూర్తులు దర్శనమిస్తారు. ఆదివరాహ, లక్ష్మీనృసింహ, వేణుగోపాలస్వాములు ధృవ స్వాములుగా భక్తులకు సాక్షాత్కరిస్తారు. ఇక్కడి శిలాశాసనాలు తమిళం, కన్నడం, మలయాళం భాషల్లో ఉండి సూర్య, చంద్రులు, గరుత్మంతుడు, ఆంజనేయస్వామి విగ్రహాలు శాసనంపై ఉంచడం మరో విశేషంగా చెపుతారు. దేవాలయం వేలుపుల చలికాలం వేచ్చగాను, వేసవికాలం చల్లగా ఉండడం విశేషం. రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు సందర్శించడం శ్రీ శాల్మికనంద వేణుగోపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇటువంటి పురాతన దేవాలయమును సందర్శించుకొని దర్శనం చేసుకోవడం వలన భోగభాగ్యాలతో వర్ధిల్లుతారని భక్తుల విశ్వాసం.

# అన్ని చెక్ పోస్టుల్లో గట్టి నిఘా ఉంచాలి




**వ్యయ ఖర్చుల లెక్కలు పక్కాగా ఉండాలి.**
**నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ .**

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వ్యయ పరిశీలన,ఖర్చులు పక్కాగా ఉండాలని 13- నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ సూచించారు. సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని హుజూర్ నగర్, కోదాడ అలాగే సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని విధులు నిర్వహిస్తున్న ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి,వివిటి,జిఎస్‌టి,సహాయ వ్యయ పరిశీలకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాలో కలెక్టర్ ఎస్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే,అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికలలో అకౌంటింగ్ విధానం, సీజర్, జీఎస్టీ అలాగే ఎక్సైజ్ కేసులు ఎక్కువగా నమోదు చేయాలని సూచించారు.రాష్ట్ర,జిల్లా సరిహద్దు చెక్ పోస్టలలో నియమించిన బృందాలు నిరంతరం నిఘా పెంచి ప్రతి వాహనాన్ని తనిఖీ చేపట్టాలని సూచించారు.పెయిడ్ ఐటమ్స్, సోషల్ మీడియా ఐటమ్స్ రేట్ కార్డు ప్రకారం ఖర్చు వ్యయాని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని అలాగే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని లేని యెడల ఖర్చు వ్యయాన్ని జమ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో 13 -నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో హుజూర్ నగర్ సెగ్మెంట్‌లో 7 మండలాలు, రెండు మున్సిపాలిటీలు,కోదాడ సెగ్మెంట్ పరిధిలో 6 మండలాలు,ఒక మున్సిపాలిటీ అలాగే సూర్యాపేట సెగ్మెంట్ లో 4 మండలాలు,ఒక మున్సిపాలిటీ ఉందని మొత్తం 21 ఎంసిసి బృందాలు పనిచేస్తున్నామని తెలిపారు.మూడు అసెంబ్లీ సెగ్మెంట్ లలో 875 పోలింగ్ కేంద్రాల పరిధిలో 7,39,757 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు.అదేవిదంగా 86 మంది సెక్టార్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని,78 రూట్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.సీవిజిల్ లో 19 దరఖాస్తులు అందగా 6 డ్రాప్ అవ్వగా 13 పరిష్కరించబడనవని అన్నారు. అదే విదంగా గ్రీవెన్స్ ద్వారా 179 కేసులకు గాను 157 ఇప్పటికే పరిష్కరించామని మిగిలిన 22 కేసులు కు సంబంధించిన బాధితులు ఆధారాలు చూపితే అందచేస్తామని అలాగే ఐ. టి. పరిధిలో 2 కేసులు ఉన్నాయని వివరించారు.మూడు అసెంబ్లీ సెగ్మెంట్ లలో నియమించిన బృందాలు నిరంతర తనిఖీలు చేపట్టి నగదు, బంగారం, ఇతర వస్తువులు సీజ్ చేస్తున్నట్లు వివరించారు. తదుపరి జిల్లా ఎస్ పి రాహుల్ హెగ్డే వివిధ టీమ్స్ ద్వారా మూడు సెగ్మెంట్ లలో రూ.4 కోట్ల 60 లక్షలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.మాట్లాడుతూ 7 చెక్ పోస్టుల పరిధిలో ఉన్నాయని అలాగే,78 రూట్స్ గా విభజించి గట్టి నిఘా పెంచామని అన్నారు.అదేవిదంగా 114 క్రిటికల్ ప్రాంతాలలో 160 పోలింగ్ కేంద్రాల్లో గట్టి నిఘా పెంచామని వివరించారు.కేంద్ర బలగాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు.తదుపరి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్,సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్,డిజిటల్ బ్యాంకింగ్ ట్రాన్సక్షన్స్ సెంటర్,ఎలక్షన్ ఇంటిగ్రెటెడ్ కంట్రోల్ రూమ్ లను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమం లో డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్,సి.ఈ.ఓ అప్పారావు,డిఆర్డీఓ మధుసూదన్ రాజు,ఎల్ డి ఎం బాపూజీ,ఎం సి సి నోడల్ ఆపిసర్ సతీష్ కుమార్,అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ నోడల్ ఆపిసర్ పద్మ,ఆర్.డి.లు సూర్యనారాయణ, శ్రీనివాసులు, వేణు మాధవ్,తహసీల్దార్ లు,బ్యాంక్ అధికారులు, పోస్టల్ అధికారులు,ఎన్నికల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



గరిడేపల్లి, ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి): అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని, రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని జిల్లా మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



అన్నారు.శనివారం మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా జరిగిన మండల కాంగ్రెస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడాతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ నుండి పోటీ నామ మాత్రమేనన్నారు.ఈ ఎన్నికల్లో రెండు పార్టీలకు డిపాజిట్లు గల్లంతవుతుందన్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో 15 స్థానాల్లో బీఆర్ఎస్ మూడో స్థానంలో ఉంటుందని 10 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం ఖాయమన్నారు.గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే హుజూర్నగర్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో పట్టణంలో రెండు వేల ఇండ్లకు రూ.70 కోట్లతో శంఖు స్థాపన చేశామని, ఆర్అండ్ బి రోడ్లకు రూ.120 కోట్లు,పంచాయతీరాజ్ రోడ్లకు రూ.60 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. నక్కగూడెం,బెట్టెతండ గ్రామాల్లోని లిఫ్ట్ ఇరిగేషన్కు రూ.30 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఇవే కాకుండా నియోజకవర్గంలో ఉన్న అన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి సమర్థతో పని చేసే విధంగా చూస్తామన్నారు.ముఖ్యంగా వేసవి కాలం వచ్చినందుకు గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి లేకుండా నాయకులు, కార్యకర్తలు శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రజా స్వామం బద్దంగా కాకుండా,రాచరిక పాలన నడిపాడని అవినీతి,దోపిడి, అక్రమ సంపాదన వలన రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ ని ఛీ కొట్టారన్నారు.కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఆదివారం హూజూర్ నగర్ లో జరగబోయే సభకు మండలం నుండి కార్యకర్తలు అభిమానులు పెద్ద మొత్తంలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్రెడ్డి, మా జీ ఎంపీపీ పయిడిమర్రి రంగనాథ్,మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్,కటకం రమేష్,గుండు రామంజీ,బండ నర్సిరెడ్డి,షేక్ చాంద్ మియా సందీప్,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్లు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు బయట నిద్రించే మహిళలను టార్గెట్ చేసి దోచేస్తారు

**నిద్రిస్తున్న సమయంలో ఎవరు చూడకుండా**
**చైన్స్ స్నాచింగ్**
**మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు**
**కత్తిరించుకొని పరారీ**
**పోలీసులకు చిక్కకుండా అక్కడి నుంచి**
**వెంటనే వేరే ప్రాంతానికి**
**యాదాద్రి జిల్లాలో సంచలనం సృష్టించిన**
**నలుగురు దొంగల ముఠా అరెస్ట్**
**రూ.30 లక్షల 40 వేల విలువైన సొత్తు**
**స్వాధీనం. అందులో 41 తులాల బంగారం,**
**రెండు కేజిల సిల్వర్ ఒక్క మోటార్ సైకిల్**



భువనగిరి,ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి): ఊర్లలో తిరుగుకుంటు,చీకటి కాగానే,రాత్రి సమయంలో ఆరు బయట,ఇండ్లు స్లాప్ లపై నిద్రిస్తున్న,మహిళలను టార్గెట్ చేసి మేలిక వేస్తే బెదిరించి మరీ మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును కత్తిరించి ఎత్తుకె ళతారు.ఇలా చెడ్డీగ్యాంగ్ వేషధారణకు దగ్గరి పోలికలు ఉన్న ఈ “టెక్కలి గ్యాంగ్” నేరగాళ్లు చుట్టుపక్కల గ్రామాల్లో తిరుగుతూ చోరీలకు పాల్పడుతున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో సంచలనం చేసి బంగారు పుస్తెల తాడు చోరీలకు పాల్పడిన నలుగురు సభ్యులతో కూడిన ‘టెక్కలి’ గ్యాంగ్‌ను రాచకొండ పోలీసులు శుక్రవారం సాయంత్రం అరెస్టు చేశారు. రాచకొండ కమిషనరేట్‌లోని యాదాద్రి భువనగిరి జోన్ లో 15 చోరీలకు పాల్పడిన ఈ ముఠా కొత్తది కావడం,

చెడ్డీ గ్యాంగ్ తరహాలో వారి వేషధారణ ఉండటంతో దర్యాప్తు దారి మళ్లింది. ఈక్రమంలో ఆలేరు మండలం జీడికల్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం రాత్రి యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్ రావు అధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా,అందులో ఒక్కముఠా దోపిడి కీ పాల్పడే క్రమంలో వారిని అదుపులోకి తీసుకుని,విచారించి పూర్తి ఆధారాలతో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న ఈ ముఠాను రాచకొండ పోలీసులు పట్టుకున్నారు.వీరి నుంచి రూ.30లక్షల 40 వేల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్లో శనివారం రాచకొండ సీపీ తరుణ్ జోషి వివరాలు వెల్లడించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా యాదాద్రి భువనగిరి జోన్ పరిధిలో పలుమండలాల్లో గుర్తు తెలియని ముఠా ఆరుబయట నిద్రించే మహిళలే టార్గెట్ గా వారి మెడలో నుంచి చైన్ స్నాచింగ్ కు పాల్పడు తున్నారు.దీంతో సీపీ తరుణ్ జోషి పర్యవేక్షణలో యాదాద్రి జోన్ డీసీపీ ఆధ్వర్యంలో జోన్ వ్యాప్తంగా పోలీసులు నిఘాను పెంచారు.ఈ క్రమంలో ఆలేరు మండలం జీడికల్ క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్ రావు ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తుండగా ఒక ముఠా దోపిడికి పాల్పడే క్రమంలో వారికి అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్,రాష్ట్రంలోని పల్నాడు జిల్లా వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పొట్టేటి మరియా దాస్,ఆయన తమ్ముడు పొట్టెటి శంతయ్యలు 16 సంవత్సరాల క్రితం అక్కడి నుంచి వలస వచ్చి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామంలో భార్య పిల్లలతో కలిసి నివసిస్తున్నారు.ఈ క్రమంలో మరియా దాస్ కు మోత్కురు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కర్నే లక్ష్మీ అనే,వివాహితురాలితో నాలుగు సంవత్సరాల క్రితం పరిచయం అయింది.

ఈ క్రమంలో లక్ష్మీ భర్త చనిపోగా అప్పటి నుంచి వీరు సహజీవనం చేస్తున్నారు. అయితే మరియ దాసుకు రెండు కుటుంబాలను పోషించడం కష్టంగామారడంతో దొంగతనాలకు అలవాటు పడ్డాడు.ఇతను మొదటగా 2019వ సంవత్సరంలో భువనగిరి పట్టణ పీఎస్ పరిధిలో దొంగతనానికి పాల్పడి 14 గొర్రెలను దొంగిలించాడు.

ఆ తర్వాత 2023లో ఒంటరిగానే తుర్కపల్లి, భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడ్డారు.ఇలా ఒంటరిగా దొంగతనాలకు పాల్పడుతూ తర్వాత లక్ష్మీ,తమ్ముడు శాంతయ్య, మోట కొండూరు మండలం అమ్మనబోలుకు చెందిన లక్ష్మీకి సోదరుడి వరుస అయ్యే బాణాల రాజేష్ లు కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఇక ఈ ముఠా 2023 నుంచి జిల్లాలోని ఆత్మకూర్,

ఆలేరు మోత్కూరు, యాదగిరిగుట్ట భువనగిరి రూరల్,మోటకొండూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడ్డారు.

ప్రధానంగా ఈ ముఠా ఆరు బయట నిద్రించే మహిళల మెడలో బంగారు ఆభరణాలే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు తమ మంగళ సూత్రాన్ని బంగారు చైన్ తో ధరించినప్పుడు మాత్రమే నిందితుడు మరియాదాసు అపహరిస్తాడు.దాంతో పాటు ఆ మహిళల మెడలో ఇతరత్రా బంగారు ఆభరణాలు ఉంటే వాటిని కూడా అదును చూసి అపహరిస్తాడు.ముందుగా నిందితులు దొంగతనానికి పాల్పడాలనుకునే ప్రదేశానికి వెళ్లి అక్కడ ప్రజలు రాత్రి సమయంలో భోజనం చేసి పడుకునే క్రమంలో టెక్కలి గ్యాంగ్ నిర్వహించి గ్రామంలో చివరగా ఉండే ఇళ్లుగాని, ఒంటరిగా ఉండే ఇండ్లను టార్గెట్ గా చేసుకుంటారు. ఆ ఇంటి చుట్టుపక్కల ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి దొంగతనం చేసిన తర్వాత ఎక్కడి నుంచి పారిపోవచ్చు,ఎక్కడి నుంచి త్వరగా బయటపడవచ్చని విషయాలను పూర్తిగా పరిశీలిస్తారు.మొదట మరియాదాసు దొంగతనానికి పాల్పడటానికి వెళ్లిన తర్వాత మిగతా ముగ్గురు నిందితులు ఆ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉంటూ పరిశీలిస్తుంటారు.

మరియాదాసు దొంగతనం చేసి బయటికి రాగానే లక్ష్మీని వెంటపెట్టుకొని,పోలీసులకు అనుమానం రాకుండా అక్కడి నుంచి పారిపోతాడు. ఇలా కొన్ని రోజులుగా సాగుతున్న ఈ దొంగల ముఠానుపోలీసులు పట్టుకున్నారు.ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన తుర్కపల్లి ఎస్ ఐ తఖీ యొద్దీన్ కు సీపీ రివార్డు ను అందజేసి

సత్కరించారు అదేవిధంగా మిగత పోలీసులను సీపీ అభినందించి రివార్డులను అందజేశారు.ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర,అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, యాదాద్రి ఏసీపీ రమేష్ కుమార్,యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్ రావు,తుర్కపల్లి ఎస్సై తక్యోద్దీన్,ఆలేరు ఎస్సై వెంకట శ్రీను,సిబ్బంది శ్రీనివాస్ ప్రదీప్ కుమార్,గిరి,రవి నాయక్,మల్లిక, హరీష్ లు పాల్గొన్నారు.

